మాట్లాడుతున్న మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

మందిరం అభివృద్ధికి కృషి

• మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

హన్వాడ, మార్చి 6 : ఆధ్యాత్మిక గురువు ఆసి డ్డె మందిరం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిఅన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆసి డ్డె మహా పూజలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఉన్నప్పుడు మందిరం కోసం రూ.5లక్షల నిధులు ఇవ్వడం జరి గిందన్నారు. భక్తిభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంబులయ్య, నాయకులు అనంతరెడ్డి, నారాయణ, ఆంజ నేయులు, అనంతయ్య, పెంటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 6 : జోగు లాంబ జోన్–7 పరి ధిలో ఏడుగురు కానిస్టే బుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన వారిలో చినునాయక్, వై.బాలయ్య, ఆర్.రాజు, వి.నాగరాజు, ఎం.వెంకటయ్య, డి.రాములు, ఎన్.రాజేషం ఉన్నారు. వీరికి డీఐజీ శుభాకాంక్షలు తెలిపారు.

డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన పెంచుకోవాలి

• నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట రూరల్, మార్చి 6: విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌పై అవగా హన పెంచుకోవాలని పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్ విద్యార్థులకు సూచించారు. గురువారం పేట మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి డిజిటల్ లెర్నింగ్ చదువుతున్న విద్యార్థుల ప్రజెం టేషన్ చూసి కలెక్టర్ ప్రశంసించారు. గూగుల్‌టూల్స్, ఈ మెయిల్, వివిధ యాప్స్ వినియోగంతో స్కూల్ ప్రాజెక్టులు చేయడం చాలా బాగుందన్నారు. గ్రామీణ విద్యార్థులు ఇలా డిజిటల్ ఈక్విటి సంస్థ ఓంకార్, డిగ్రీ కళాశాల సెంటర్ విద్యార్థులను అభినందించారు. అన్ని టాపికల్స్‌పై పిల్లలు బాగా నేర్చు కొన్నారని డీఈవో గోవిందరా జులు, జీహె చ్ఎం భారతి, స్ఫూర్తి డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందించారు. కార్య క్రమంలో ఏఎంవో సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

• పీయూ రిజిస్ట్రార్ చెన్నప్ప

బీఎఫ్ఎస్ఐ పతినిధులతో ఎంవోయూ చేసుకుంటున్న పీయూ రిజిస్ట్రార్ చెన్నప్ప

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 6 : పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంపు, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా బీఎఫ్ఎస్ఐతో ఎంవోయూ కుదుర్చుకున్నట్లు పీయూ రిజిస్ట్రార్ చెన్నప్ప అన్నారు. గురువారం యూనివర్సిటీలోని ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీఎ ఫ్ఎస్ఐ సెక్టార్‌స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో తెలంగాణ కామర్స్ అసోసి యేషన్ పీయూ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. బీఎ ఫ్ఎస్ఐ నేషనల్ హెడ్ నట్రూన్ చక్రవర్తి, టీసీఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ చెన్నప్ప ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. సమావేశంలో రాజ్‌కుమార్ అనురాధ, కుమారస్వామి, నాగసుధ, అర్జున్‌కుమార్, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల రూపకల్పనపై అవగాహన..

ప్రాజెక్టుల రూపకల్పన పద్ధతులపై వాణిజ్యశాస్త్ర విభాగం విద్యార్థులకు పీయూ రిజిస్ట్రార్ చెన్నప్ప అకాడమిక్ బ్లాక్‌లో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్, బీమా, వ్యాపార, వాణిజ్య అంశాల్లో ఏదైనా అంశాన్ని ఎన్నుకొని క్లుప్తంగా పరిశీలించి, అధ్యయనం చేసి సమగ్రంగా పరి శోధించాలని సూచించారు. తద్వారా విద్యార్థుల్లో వికాసం, సృజనాత్మకత, నైపుణ్యాలు పెరుగు తాయన్నారు. అంతకు ముందు ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కేస్ స్టడీ అనాలిసిస్ ప్రజెన్ టేషన్‌ను పర్యవేక్షించారు.

మహిళల భద్రతకు ప్రత్యేక చట్టాలు

జడ్చర్ల టౌన్, మార్చి 6 : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారి భద్రతకు ప్రత్యేక చట్టాలున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట ముస్లిం కమ్యూనిటీహాల్‌లో గురువారం ఫేమినా మహిళా సేవా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర, జడ్చర్ల అదనపు కోర్టు జడ్జి మహ్మద్ ముదాసిర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహి ళనుద్దేశించి మాట్లా డారు. మహి ళ భద్రత కోసం ప్రత్యేక న్యాయచట్టాలను రూపొందించారని, బాధితుల మహి ళకు న్యాయం అందించేందుకు న్యాయసేవా ధికార సంస్థ పనిచే స్తోరదన్నారు. కార్యక్రమంలో ఫేమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా, న్యాయవాది సబియా సుల్తానా, స్వాతిరెడ్డి పాల్గొన్నారు.

స్వయం పరిపాలనా దినోత్సవం

ఉపాధ్యాయులతో విద్యార్థులు

నవా బ్‌పేట, మార్చి 6 : మండలంలోని దొడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబో ధన చేశారు. డీఈవోగా హిమశ్రీ, ఎంఈవోగా శివ శంకర్, కాంప్లెక్స్ హెచ్ఎంగా శివకుమార్, హెచ్ఎంగా వి.శివకుమార్‌తోపాటు మరో 10మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవ హరించారు. కార్య క్రమంలో హెచ్ఎం గంగా ధర్, ఉపాధ్యాయులు భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు 25శాతం రాయితీ

• ఈనెల 31 వరకు అవకాశం

• అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 6 : ఎల్ఆర్ఎస్‌కు దర ఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31తేదీలోగా రుసుము చెల్లిస్తే ప్రభుత్వం 25శాతం రాయితీ కల్పించినట్లు అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ తెలిపారు. గురువారం పట్టణంలోని నగరపాలక సంస్థలో ఎల్ఆర్ఎస్, హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న లేఅవుట్ యజమానులు హెల్ప్ డెస్క్ వద్ద ఫీజు వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ పథకానికి సంబం ధించిన ఏవైనా సందేహా లు, వివరాలకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ 08542–241165, మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థలో హెల్ప్‌లైన్ నెంబర్ 7093911352ను సంప్రదించవ చ్చన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సమాచారం పొందవ చ్చని తెలిపారు.

అర్బన్ డే మీటింగ్..

మహబూ బ్‌నగర్ నగర పాలక సంస్థ, భూత్పూర్, జడ్చర్ల, దేవరకద్ర కమిషనర్లతో ఎల్ఆర్ఎస్‌పై, వాటర్ సప్లయ్, ఆస్తిపన్ను, నీటి కులాయి చార్జీలపై సమీక్షించారు. ఆస్తిపన్ను వసూలు వందశాతం చేయాలని సూచించారు. నిర్వ హించిన అర్బన్‌డే మీటిం గ్‌కు హాజర య్యారు. అనంతరం నగర, పురపాలికల్లో వివిధ కార్యక్రమాలు, పథకాల అమలు, పన్ను వసూళ్లపై సమీక్షించారు. కార్యక్రమాల్లో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జడ్చర్ల, దేవరకద్ర ఇన్‌చార్జి కమిషనర్ లక్ష్మారెడ్డి, భూత్పూర్ కమిషనర్ మహ్మద్ నూరుల్ నజీబ్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్లతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

నిర్ణీత గడువులోగా అనుమతులివ్వాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నారాయణ పేట టౌన్, మార్చి 6: జిల్లా పరిశ్రమల శాఖకు దర ఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగా అనుమ తులు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో టీజీ ఐపాస్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. నెలనెలా క్రమం తప్పకుండా సమా వేశాలు నిర్వహించాలన్నారు. పరిశ్రమల శాఖ జీఎం భర త్‌రెడ్డి మాట్లాడుతూ.. టీజీ ఐపాస్ కింద జనవరి నుంచి ఈనెల 6వరకు 19 పరిశ్రమల కోసం దర ఖాస్తులు వచ్చాయని, వాటిలో 8కి అనుమతులు మంజూరు చేశామన్నారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు చెందిన 17 మంది దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం అనుమ తుల కోసం వచ్చిన దరఖాస్తులను పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. సమావేశంలో ఆర్డీవో మేఘాగాంధీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, సబ్ రిజిస్ట్రార్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

అహల్య బాయి హోల్కర్ జీవితం యువతకు ఆదర్శం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 6 : అహల్య బాయి హోల్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. అఖిల భార తీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి డిగ్రీ, పీజీ కళాశాలలో రాణి అహల్యాబాయి హోల్కర్ జయంతి నిర్వహించారు. కార్య క్రమానికి మధుసూదన్‌రెడ్డితో పాటు ప్రధానవక్తగా రాజశేఖర్ హాజరయ్యారు. సామాన్య కుటుంబం నుంచి మహారా ణిగా ఎది గిన ప్రస్థానాన్ని, కార్య పద్ధతి, సమసమాజ నిర్మాణంలో ఆమె పాత్ర తదితర అంశాలను వివరించారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొండ స్వామి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీయూ పీజీ ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటాలి

విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మక్తల్, మార్చి 6 : రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన పట్టణంలోని అక్షయ డ్డె పాఠశాలకు చెందిన విద్యార్థి కార్తికేయను గురువారం సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈనెల 7నుంచి 9వరకు హైదరా బాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటాలని సూచించారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి రమేశ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ అక్షయరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లెఫ్ట్ కెనాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

రైతులెవరూ ఆందోళన చెందొద్దు

• మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, మార్చి 6 : వరి సాగు చేసిన రైతులెవరూ సాగునీటి కోసం ఇబ్బందులు పడ కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నీటిపారుదలశాఖ అధికారులతో కలిసి మక్తల్ మండలం సంగం బండ రిజర్వాయర్ నుంచి లో లెవెల్ లెఫ్ట్ కెనాల్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంతో చర్చించి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి నీటి విడుదలకు చర్యలు చేపడుతామన్నారు. ఏమాత్రం నష్టం వాటిల్లకుండా పంట పూర్తిస్థాయిలో చేతికొచ్చేలా సాగు నీరు అందించడం జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మక్తల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేశ్‌కుమార్, మాజీ ఎంపీపీ చంద్రకాం త్‌గౌడ్, నాయ కులు రాజేందర్, గోవర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులు తాగునీటికి అంతరాయం

నారాయణ పేట, మార్చి 6: మండలంలోని సింగారం చౌరస్తా వద్ద పట్టణానికి తాగు నీరు సరఫరా జరిగే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజీ కారణంగా నీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు గురువారం ప్రకటనలో తెలిపారు. పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 7, 8, 9 తేదీల్లో పట్టణానికి నీటి సరఫరా ఉండదని, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

రేపటి నుంచి మక్తల్‌లో..

మక్తల్, మార్చి 6 : మిషన్ భగీరథ పైపు లీకేజీ కారణంగా 24గంటలు నీటి సర ఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పుట్టా వెంక టేశ్‌డ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. దేవరకద్ర ఆర్చి వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీటి సర ఫరాను నిలి పివేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 8,9 తేదీల్లో మరమ్మతులు చేపడుతామని, 24గంటల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని 245 గ్రామాలు, రెండు మున్సిపాలి టీలకు నీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరిగిందని తెలిపారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ

ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

నారాయణ పేట, మార్చి 6: జార్ఖండ్ రాజధాని రాంచీలో నిర్వహించిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో నారాయణ పేటకు చెందిన కానిస్టేబుల్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొని బాంబు డిస్పోజల్ టీమ్ నుంచి రూమ్ సెర్చింగ్, వీఐపీ రూమ్ సెర్చింగ్ ఈవెం ట్‌లో ప్రతిభ కన బరిచి సెకండ్ పొజిషన్‌లో ట్రోఫీ సొంతం చేసుకున్నారు. గురువారం చంద్ర శేఖర్ గౌడ్ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలువగా ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్య క్రమంలో ఆర్ఐ నర్సింహ ఉన్నారు.

జీఎస్టీపై అవగాహన అవసరం

జడ్చర్ల టౌన్, మార్చి 6 : వివిధ వస్తువులపై విధిస్తున్న జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగా హన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య అన్నారు. తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నాంది ఫౌండేషన్, మహేంద్ర ప్రైడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్యాలీ విత్ జీఎస్టీపై శిక్షణ తరగ తులను నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించేందుకుగానూ వాణిజ్యశాస్త్ర విద్యార్థులు ట్యాలీ కోర్సు నేర్చు కోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపార వ్యవహారాలను కంప్యూటర్‌తో నిర్వహించేందుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ తరగ తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్య క్రమంలో సమర్థన్ ట్రస్ట్ ప్రతినిధి శ్రావ ణ్‌కుమార్, టాస్క్ కోర్డినేటర్ నాగలక్ష్మి, ఎండీ సులేమాన్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణ పేట, మార్చి 6: పట్టణంలోని జిల్లా కోర్టులో ఈనెల 8న నిర్వహిం చనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసు కోవాలని సీఐ శివ శంకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాజీ పడదగిన కేసు లైన క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, రోడ్డు ప్రమాదాలు, చిన్నచిన్న దొంగతనాలు, డ్రంకెన్‌డ్రైవ్, న్యూసెన్స్, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం తదితర కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చన్నారు.

హెల్త్ అసిస్టెంట్‌కు డాక్టరేట్ ప్రదానం

నవాబ్‌పేట, మార్చి 6 : నవాబ్‌పేట ప్రభుత్వ దవాఖానలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శరభలింగంకు గురువారం సాంస్కృతిక, పర్యావరణ పరిర క్షణ కమీషన్ న్యూఢిల్లీ వారు గౌరవ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు ప్రజల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ మందులు, శానిటైజర్లు అందజేశారు. శరభలింగం సేవలను గుర్తించిన కమీషన్ సభ్యులు ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డాక్టరేట్ పట్టా అంద జేసి అభినందించారు.

కనీస వేతనం అమలు చేయాలి

నారాయణపేట టౌన్, మార్చి 6: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లా యిమెంట్ పరిధిలోకి వచ్చే కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద నిర్వహించిన ఉద్యోగ, కార్మికుల ధర్నాలో ఆయన మాట్లాడారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బాలానగర్, మార్చి 6 : అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. బంటు ఆంజ నేయులు మండలంలోని నేరాళ్లపల్లి సమీపంలోని వాగులో నుంచి ఇసుకను ట్రాక్టర్‌లో లోడ్ చేసు కొని బాలానగర్ వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మరికల్/ ధన్వాడ, మార్చి 6: విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసు కొని ముందుకు సాగాలని అడ్వకేట్ అయ్యప్ప అన్నారు. గురువారం మరికల్, ధన్వాడ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ప్యాడ్లపై మహాత్మజ్యో తిరావు పూలే, అంబేద్కర్ చిత్రపటాలను ముద్రించి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మరికల్ ఎంఈవో మనోరంజనీ, హెచ్ఎం నాగరత్నమ్మ, ధన్వాడ హెచ్ఎం నర్సింహాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ సీఐగా రాంలాల్

మక్తల్, మార్చి 6 : మక్తల్ సీఐగా రాంలాల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మక్తల్ సీఐగా పనిచేసిన చంద్రశేఖర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టు బడడంతో సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేప థ్యంలో నారాయణ పేట ఎస్‌బీ సీఐగా విధులు నిర్వ హిస్తున్న రాంలాల్ బదిలీపై మక్తల్ సీఐగా వచ్చారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 6 : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొదటి రోజు 97.72శాతం విద్యార్థులు హాజర య్యారు. సెకండ్ లాంగ్వేజ్ పేపర్–2 (తెలుగు, హిందీ, సాంస్కృతి, అరబిక్) పరీక్షల్లో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీ క్షకు 10,222 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 9,989 మంది హాజర య్యారు. జనరల్ కేటగిరీలో 187 మంది, ఒకేషనల్ కేట గిలో 46 మంది మొత్తం 233 మంది గైర్హాజరయ్యారు.

నారాయణపేటలో..

నారాయణపేటరూరల్, మార్చి 6: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీ క్షలు గురువారం ప్రారంభమ య్యాయి. పేట జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 3,266 మంది జనరల్ విద్యార్థులను కేటా యించగా.. 3,214 మంది హాజరు కాగా.. 52 మంది గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీ క్షకు 537మంది విద్యార్థులను కేటాయించగా.. 518మంది విద్యార్థులు హాజరుకాగా, 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

మక్తల్‌లో..

మక్తల్, మార్చి 6 : ప్రశాంత వాతావరణంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీ క్షలు కొనసాగాయని ఇంటర్మీడియట్ పరీ క్షల కస్టడీ అండ్ ఆఫీసర్ రాంప్రసాద్ తెలిపారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 251 మందికి గానూ 249 మంది పరీక్షకు హాజర య్యారన్నారు. మైనార్టీ గురుకులంలో 333కి 330 మంది, స్కాలర్స్‌లో 93 మందికి 92, ఒకేషనల్‌లో 196 మంది గానూ 185 మంది హాజరైనట్లు వెల్లడించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మార్చి 6 : ఇంటర్ రెండో సంవత్సరం వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 178మంది విద్యార్థులకు గానూ 174మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ భాస్కర్‌గుప్తా వె ల్లడించారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, మార్చి 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 97మంది విద్యార్థులకు గానూ 93మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిం టెం డెంట్ సత్యనారాయణ, డిపార్ట్‌మెంటల్ అధికారి భీంరెడ్డి తెలిపారు. ఒకేషనల్ కోర్సు పరీక్షకు 37మందికి 36 మంది హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాన్ని డీఈసీ కన్వీనర్ సుదర్శన్‌రావు పరి శీలించారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, మార్చి 6 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పరీ క్షకు 108 విద్యార్థులకు 106 మంది హాజరయ్యారు. ఒకేషనల్‌లో 60 మందికి 59మంది హాజరైనట్లు చీఫ్ సూపరిం టెం డెంట్ తిరుపతయ్య తెలిపారు.

జేపీఎన్‌సీఈలో స్టెమ్ ఫెస్ట్

ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థులతో జేపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్

మహ బూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 6 : జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో భూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్టెమ్ ఫెస్ట్ గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాఠశాల విద్యార్థులు సుమా రు 80కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ డైరెక్టర్ భాను, మేనేజర్ రాజేంద్ర బాబు, లీడ్ శివాని, ఉమా, బాలరాజు, ఆనంద్, ఆదిబా తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 48 మందికి ఉద్యోగాలు..

జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో హైదరాబా ద్‌కు చెందిన శావంటీస్ సొల్యూషన్స్ ట్రైనీ అనాలిస్ట్ ఉద్యోగాలకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించగా, 48 మంది విద్యార్థులు ఎంపిక య్యారు.

ఆపదమిత్ర వలంటీర్లకు శిక్షణ

పాలమూరు, మార్చి 6 : జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జిల్లాలో ఎంపికైన 300మంది ఆపద మిత్ర వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను కేంద్ర అధికారులు మిశ్రా, లిలీకున్ పాత్ర, రాష్ట్ర నోడల్ అధికారి గౌతమ్ పరి శీలించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు T. Madhav S/o T.Thirumalaiah, age 33 years, Occ: Business, R/o H.No.4-42,Harijanawada, Appireddipalle Village, Narayanapet Mandal & Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.2, admeasuring 133.33 Sq. Yrds.,Sy.No.65/a/A/2,65/1A/A & 65/2A/2 situated at Vallampalli Village Shivar of Utkoor mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** Plot No.3, **West:** 15"00 Wide Road, **North:** Others Land, **South:** Plot No.21.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Y.Devamani W/o Y.Narayana Reddy,age 49 years, Occ: Business, R/o H.No.1-6-38/15, Satya Sai Colony, Narayanpet town & Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.9, admeasuring 560 Sq. Yrds., in Sy.No.268A,268EE, 269A, 269EE, 65/1A/A& 65/2A/2 situated at Pallabuzurgu, Narayanapet town, Narayanapet mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** 33"00 Wide Road, **West:** 15"00 Wide Road, **North:** Land of Vendors, **South:** Plot No.8.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు T. Naresh S/o T, Thippanna, age 29 years, Occ: Business, R/o H.No.3-45, Neredgum Village, Maganoor Mandal Narayanpet town& Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపారలోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.402-A,admeasuring 150 Sq.Yrds., in Sy.No.43/U situated at at Srinivasa Colony Block -A, Chandapur Village, Makthal mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** Plot No.318-A, **West:** 25"00 Wide Road, **North:** Plot No. 401-A, **South:** Plot No.403-A.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt.Sumalatha D/o K.Venat Reddy, age 32 years, Occ: Business, R/o H.No.1-28, Kindi Geri, Bhuneedu Village, Maddur Mandal Narayanpet town& Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.297, admeasuring 150 Sq.Yrds., in Ward No.15 & Block No.1, out of Sy.No.275 situated at Palakonda Village, Mahabubnagar Dist., which is bounded as under; **East:** Open Place, **West:** 20"00 Wide Road, **North:** Plot No.296, **South:** Plot No.298.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు K. Chinna Shankarappa S/o K.Chinna Ashappa, age 30 years, Occ: Business, R/o H.No.2-42, Mallepalli Village, Utkoor Mandal Narayanpet town& Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.40, admeasuring 130 Sq. Yrds., in Block No.8, in Sy.No. 239/A/1 situated at at Sri Gayathri Colony,Makthal Village & mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** 20 ft wide road, **West:** Plot No.3,2,1, **North:** Plot No. 39, **South:** Open area.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. Injamur Jyothi W/o Injamur Mohan Reddy, aged 36 years, Occ: Pvt.Employee, R/o H.No.1-30, Manipur thanda, Ramakistaya Palli, Dhanwada Mandal, Narayanapet Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part & parcel of residential house plot no.283, total extent 183 Sq.Yards, in Sy.No.492,493,494, 495, 496,497,499,500,507/A,situated within the limits of Mudireddy Palli Village, Rajapur Mandal, Mahabubnagar Dist. **హద్దులు : East :** 33ft Road, **West:** Plot No.286, **North:** 33ft Road, **South:** Part of Plot No.282.

K. CHANDRA MOULI B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING

నేను అనగా, భాగ్యలక్ష్మీ D/o వెంకటేష్, 40 సం॥ H.No.3-65, కారుకొండ గ్రామం, నవాబ్‌పేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ నుండి కారుకొండ గ్రామంకి బస్సులో వెళుతుండగా సర్వే నెంబర్ 648 ప్లాట్ నెంబర్ 26 గల నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ పడిపోయినవి ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్‌కి సంప్రదించండి.

CELL NO: 9866606834

కావలెను

★ గద్వాల్ నగరంలోని కాసం ఫ్యాషన్స్‌లో పని చేయుటకు సారీస్ సూపర్‌వైజర్ మరియు సేల్స్ మెన్స్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: సెల్: 9701678319/7396629400

NTW-17520

PLOT FOR SALE

★300 Sq.Yards Plot having High-tension Power Line with East Face at Marlu, MBNR, Rs. 18L. 9700678568.

NT-09423

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777748

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.